18వ వసంతంలోకి

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

చిత్తూరు | తిరుపతి

గురువారం | 7 నవంబర్ 2024 | పేజీలు 8


## తిరుమలలో బయో గ్యాస్ ప్లాంటుకు శంఖు స్థాపన

**తిరుమల, మేజర్‌న్యూస్:** ఐఓసీఎల్ (ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్) బయో గ్యాస్ ప్లాంట్ నిర్మాణానికి తిరుమలలోని కాకులమాను తిప్ప వద్ద బుధవారం ఉదయం శంఖు స్థాపన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన టీటీడీ అడిషనల్ ఈవో వెంకయ్య చౌదరి భూమిపూజ చేశారు. 2.22 ఎకరాల్లో బయో గ్యాస్ ప్లాంట్‌ను ఐఓసీఎల్ నిర్మించనుంది. 0.17ఎకరాల్లో కంపోస్టు నిల్వ కేంద్రాన్ని నిర్మించనున్నారు. రోజుకు 40 టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో ఈ బయోగ్యాస్ ప్లాంటును ఏర్పాటు చేయనున్నారు. ఈప్లాంటు నిర్మాణాన్నిరూ.12.85 కోట్ల అంచనా వ్యయంతో రూపొందించగా రూ.7.05 కోట్లు ఐఓసీఎల్, రూ.5.80 కోట్ల నిధులను టీటీడీ సమకూర్చనుంది. ఈ ప్లాంటు నిర్మాణం పూర్తయితే మిశ్రమ వ్యర్థాల ద్వారా బయోగ్యాస్‌ను ఉత్పత్తి చేసి రెండున్నర కిలో మీటర్ల దూరంలోని తరిగొండ అన్న ప్రసాద కేంద్రానికి పైపు లైన్ ద్వారా పంపిణీ చేయనున్నారు. ఈ కార్యక్రమంలో టీటీడీ సిఈ సత్య నారాయణ, డిప్యూటీ ఈవో ఆశాజ్యోతి, ఐఓసీఎల్ ఈడీఎస్‌హెచ్ బి.అనిల్ కుమార్, సిజిఎంలు వై.వి. రమణరావు, ఏం.ఆర్.వి.బద్రినాథ్‌లు పాల్గొన్నారు.



### టీటీడీ 54వ పాలకమండలి అధ్యక్షునిగా

## బీఆర్.నాయుడు ప్రమాణ స్వీకారం



**తిరుమల, మేజర్‌న్యూస్:** టీటీడీ 54వ పాలక మండలి చైర్మన్‌గా బిఆర్.నాయుడు ఉదయం 7:30 గంటలకు పదవి బాధ్యతలు స్వీకరించారు.ముందుగా క్షేత్ర సంప్రదాయం అనుసారం భూవరహాస్వామి వారిని బీఆర్‌నాయుడు కుటుంబ సభ్యులతో కలసి దర్శించుకున్నారు. అనంతరం వైకుంఠం క్యూకాంప్లెక్స్-1 ద్వారా ఆలయప్రవేశం చేశారు. అనంతరం శ్రీవారి సన్నిధిలో టీటీడీ పాలక మండలి చైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేశారు. టీటీడీ ఈఓ శ్యామల రావు గరుడాల్వర్ సన్నిధి వద్ద బిఆర్.నాయుడుతో ప్రమాణం చేయించారు. ప్రమాణం అనంతరం శ్రీవారిని దర్శించుకున్నారు. తరువాత రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదశీర్వచనం అందించారు. టీటీడీ ఈఓ శ్యామలరావు చైర్మన్‌నిపట్టువస్త్రంతో సత్కరించగా ఏఈఓ వెంకయ్యచౌదరి శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## పర్యావరణానికి విఘాతం..!

**విద్యుత్ సిబ్బంది వికృత హాసం.. వృక్ష విలాపం**

**ఇదేం పనని మండిపడుతున్న ప్రజలు**

**చోద్యం చూస్తున్న అటవీ శాఖ అధికారులు**

**విద్యుత్తు తీగల నెపంతో నరికేస్తున్న సిబ్బంది**

**ప్రభుత్వ శాఖల మధ్య కొరవడిన సమన్వయం**

**ప్రజాధనం దుర్వినియోగంపై సర్వత్రా విమర్శలు**



**ఓజిలి, మేజర్‌న్యూస్:** ప్రతీ ఒక్కరూ ఒక మొక్కను నాటండి.. పర్యావరణాన్ని కాపాడండి అంటూ ఓ వైపు ప్రభుత్వం ప్రజల్లో చైతన్యం కల్పిస్తుంటే.. మరోవైపు విద్యుత్ ఉద్యోగులు వాటిని తొలగిస్తున్న పరిస్థితి ఓజిలి మండల పరిధిలోని రాజుపాలెం చెరువులో కనిపిస్తుంది. చెరువులో ఉన్న వేల రూపాయలు విలువచేసే తుమ్మచెట్లను నరికేశారు. పచ్చనిచెట్లు - ప్రగతి మెట్లు అని ప్రభుత్వం వేలకోట్లు వెచ్చించి ఏటా రోడ్లకు ఇరువైపులా మొక్కలునాటి పెంచుతోంది. అయితే విద్యుత్ వైర్లకు వైర్లు తాకుతున్నాయని విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది ఇష్టారాజ్యంగా పెద్దపెద్ద చెట్లను నరికేస్తున్నారు.గడిచిన కొద్ది రోజులుగా విద్యుత్తు సిబ్బంది తీగలకు చెట్ల కొమ్మలు అడ్డు తగులుతున్నాయనే నెపంతో అడ్డొచ్చి కొమ్మలు తొలగించాల్సింది పోయి మొత్తం చెట్లను మొదలు వరకు నరికేసి పర్యావరణానికి తూట్లు పొడుస్తున్నారు. ప్రజా ధనాన్ని వెచ్చి పెంచిన మొక్కలను ఇలా నిర్లక్ష్యంగా తొలగిస్తున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. విద్యుత్‌శాఖ మరమ్మతుల, నిర్వహణ పనుల్లో భాగంగా విద్యుత్ వైర్లకు అడ్డుగా ఉన్న చెట్ల నరికివేత ఓజిలి మండల పరిధిలోని రాజుపాలెంచెరువులో ఇష్టానుసారంగా సాగింది. విద్యుత్ వైర్లకు తగిలిన కొమ్మలను, కత్తిరించాల్సింది పోయి చెట్లను పూర్తిగా నరకటం పరిపాటేగానీ, అవసరం లేకున్నా చెట్టు మొదలుకంటా నరికిన వైనంపై పర్యావరణ

మిగతా 2లో

### సీసీ రోడ్ల నిర్మాణంలో

## నాణ్యతను పరీక్షించండి

**బిల్లులను సత్వరం అప్‌లోడ్ చేయండి**

**అంగన్వాడీ భవనాల నిర్మాణలను పూర్తి చేయండి**

**చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** జిల్లాలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 2024-25 సంవత్సరానికి మంజూరు కాబడ్డ అంతర్గత సిమెంట్ కాంక్రీట్ రోడ్ల నిర్మాణంలో నాణ్యతను పరీక్షించాలని, పూర్తయిన పనులకు సంబంధించిన బిల్లులను సత్వరమే అప్‌లోడ్ చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పంచాయతీ రాజ్ ఇఇ చంద్రశేఖర్ రెడ్డిని ఆదేశించారు. బుధవారం జిల్లా సచివాలయం లోని సమావేశ మందిరంలో జిల్లాలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 2024-25 కింద చేపట్టిన పనుల పురోగతిపై పంచాయతీ రాజ్, సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ కార్యక్రమంలో డ్వామా పిడి రవి కుమార్, పిఆర్ డిఇలు, ఏఇలు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోప్రధానంగా అంతర్గత సిమెంట్ కాంక్రీట్‌రోడ్లకు సంబంధించి 2024-25 సంవత్సరానికి గానూ 1503 పనులు మంజూరు కాబడ్డాయని, ఇందులో రూ.13 కోట్లతో 248 పనులు పూర్తి చేశామ ని, రూ.8 కోట్లకు సంబంధించిన బిల్లులను అప్‌లోడ్ చేసి రూ.2.50కోట్లు చెల్లింపులు జరిగాయన్నారు. పూర్తి చేసిన పనులకు



మిగతా 2లో

## విద్యార్థులకు అపార్ నమోదు 20నాటికి పూర్తి చేయాలి

**కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ పాఠశాలలు, కళాశాలలోని విద్యార్థులకు అపార్ నమోదు ఈనెల 20నాటికి పూర్తి చేయాలని సంబందిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. బుధవారం ఉదయం జిల్లాలోని డిఈఓ, ఎంపిడిఓ లు, డిప్యూటీ ఈఓలు, ఎంఈఓలతో జిల్లా కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ నూతన విద్యా విధానం -2020లో భాగంగా భారత ప్రభుత్వం ఒకే దేశం, ఒకే స్టూడెంట్ కార్డు పేరుతో ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ పాఠశాలలు, కాలశాలలోని విద్యార్థులకు అపార్ (ఆటోమెటెడ్ పర్మనెంట్ అకాడమీ అకౌంట్ రిజిస్ట్రీ) నమోదు కార్యక్రమం ప్రవేశ పెట్టిందని దీని ద్వారా విద్యార్థులకు ప్రత్యేక 12అంకెలు గల గుర్తింపు కార్డును అందించనున్నదని దీనితో విద్యార్థులకు ఎన్నో ఉపయోగాలు ఉన్నాయన్నారు. ఈ కార్డు ద్వారా విద్యార్థి పేరు, పుట్టిన తేదీ, జెండర్, క్యూఆర్ కోడ్, 12 అంకెలతో కూడిన గుర్తింపు కార్డు నంబర్ అన్నీ కలిపి డిజిటల్ రూపంలో భద్రపరచడం జరుగుతుందని, విద్యార్థులు దేశంలో ఎక్కడైనా చదువుకునే వెసులుబాటు కలుగుతుందని, విద్యాసంస్థల్లో ప్రవేశాలు, ప్రవేశ పరీక్షల వివరాలు నమోదు, ధృవీకరణ సులభం అవుతుందని తెలిపారు. ఈకార్డు ద్వారా విద్యార్థుల అకాడమిక్ సమాచారం, విద్యార్థులు చదువుకునే విధానం, విద్యార్థి సాధించిన మార్కులు, గ్రేడ్లు, ఉపకార వేతనాలు, క్రీడల్లో సాధించిన అంశాలు, డిజిటల్‌లాక్ ద్వారా ఆన్లైన్లో అనుసంధానమై ఉండటంతో సర్టిఫికెట్లు డౌన్లోడ్ చేసుకోవడం, విద్యార్థుల సమగ్రసమాచారం అందుబాటులో ఉంటుందన్నారు. అనంతరం డీఈఓ వివరిస్తూ



మిగతా 2లో

## విద్యార్థులకు అపార్ నమోదు 20నాటికి పూర్తి చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ పాఠశాలలు, పాఠశాలలలో 3,07,330 మంది విద్యార్థులు ఉన్నారని, ఇప్పటి వరకు 2,06,651 మంది విద్యార్థులకు అపార్ నమోదు చేసి 67 శాతం సాధించి రాష్ట్రంలో ప్రస్తుతం 4 వ స్థానంలో ఉన్నామని తెలిపారు. మిగిలిన విద్యార్థులకు నమోదు చేసేటప్పుడు ఆధార్ కార్డు, స్కూల్ అడ్మిషన్ ఫామ్ లో పేర్లు సరి పోలనందు వల్ల అపార్ నమోదు పూర్తి కావడం లేదని తెలిపారు. తిరుపతి రూరల్ మండలం 54 శాతం పెండింగ్, కోట మండలంలో 47 శాతం, సూళ్ళూరుపేటలో 44 శాతం పెండింగ్ ఉందని తెలిపారు. అలాగే కొన్ని ప్రైవేట్ స్కూల్స్, కాలేజీలు నమోదు చేయించేందుకు సహకరించడం లేదని తెలిపారు. ఈ నెల 20 నాటికి అపార్ నమోదు పూర్తి చేయాలనీ, ప్రతి ఒక్క విద్యాసంస్థలు సహకరించి విద్యార్థుల నమోదు చేయించాలని అలాగే సంబందిత ప్రైవేట్ స్కూల్స్, కాలేజీలు సహరించకపోతే చర్యలు ఉంటాయని, నిర్దేశించిన గడువులోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. ఈ టెలీ కన్ఫరెన్స్ నందు జిల్లాలోని ఎంపిడిఓలు, ఎంఈఓలు హాజరయ్యారు.

## తెలుగుదేశం సభ్యత్వ నమోదులో పాల్గొన్న ఎమ్మెల్యే

**తడ, మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేట పట్టణంలోని రైల్వే గేట్ సమీపంలో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సులూరుపేట నియోజకవర్గ తెలుగుదేశం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సూళ్లూరుపేట శాసనసభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సభ్యత్వం అంటే ప్రతి కార్యకర్త యొక్క గుర్తింపుని, దాన్ని తెలుగుదేశం కార్యకర్తలందరూ చేయించుకోవాలని తెలిపారు, దేశంలో మరే ఇతర పార్టీ కార్యకర్తలకు అండగా 5లక్షల ప్రమాద బీమా అందించడం లేదని,అది ఒక్క తెలుగు దేశం పార్టీ దక్కుతుందని తెలిపారు. పార్టీ యొక్క బలమే కార్యకర్తలని కాబట్టి నాయకులందరూ సభ్యత్వాలను చేయిస్తూ సూళ్లూరుపేట నియోజకవర్గాన్ని అగ్రస్థానంలో నిలపాలని తెలిపారు. పై కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి తిరుమూర్ సుధాకర్ రెడ్డి, సూళ్లూరుపేట పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆకుతోట రమేష్, రాష్ట్ర యువత ఉపాధ్యక్షులు పచ్చ మాధవ నాయుడు, ఏజీ కిషోర్,అలవల శ్రీనివాసులు, రాజసులోచనమ్మ, పరసారాజా, బూత్ కన్వీనర్లు, యూనిట్‌ఇంచార్జిలు, క్లస్టర్‌ఇంచార్జిలు, నాయకులు పాల్గొన్నారు.



## పనబాక లక్ష్మికి టిడిపి నేతలు సత్కారం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలిగా నియమితులైన మాజీ కేంద్రమంత్రి పనబాక లక్ష్మిని టిడిపి నేతలు ఘనంగా సత్కరించారు. ఈ మేరకు బుధవారం తిరుపతిలోని వారి నివాసం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నేత మబ్బు దేవనారాయణ రెడ్డి, కార్పొరేటర్ ఆర్ సి మునికృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి శ్రీవారి చిత్రపటాన్ని బహుకరించారు. తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలిగా తనకు అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు పనపాక లక్ష్మి కృతజ్ఞతలు తెలియజేశారు. తనకిచ్చిన అవకాశంతో శ్రీవారి భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ 35వ డివిజన్ అధ్యక్షులు ఎస్వీఎం శ్రీధర్, కరాటే చంద్ర, మస్తాన్ నాయుడు, జగ్గా, రవితేజ నాయుడు, సుబ్రహ్మణ్యం నాయుడు, మైనం సురేష్, దేవా, చంద్ర సత్కరించిన వారిలో ఉన్నారు.



## స్టాండింగ్ కౌన్సిల్‌గా నెల్లేపల్లి మధుసూదన్ రెడ్డి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ దక్షణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ, ఆపరేషన్ సర్కిల్, తిరుపతి స్టాండింగ్ కౌన్సిల్‌గా నెల్లేపల్లి మధుసూదన రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం రాష్ట్ర ప్రభుత్వం నెల్లేపల్లి మధుసూదన రెడ్డి ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన మాట్లాడుతూ స్టాండింగ్ కౌన్సిల్ నియమించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఏపీ ఎస్పీడీసీఎల్ సీఎండీ కె.సంతోష రావును మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఉద్యోగులకు అందుబాటులో ఉండి ప్రతి సమస్యను పరిష్కరిస్తామన్నారు. సంస్థ ఉద్యోగులు, అభిమానులు అభినందనలు తెలియజేశారు.



## హనుమంతాచారి సేవలు శ్లాఘనీయం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో గణిత శాస్త్ర విభాగంలో మొదటి తరం అధ్యాపకులలో ఆచార్య జె.హనుమంతచారి సేవలు శ్లాఘనీయమని, అమోఘమని గణితశాస్త్ర విభాగాధిపతి ఆచార్య సి.జయసుబ్బారెడ్డి పేర్కొన్నారు. ఎస్వీయూలోని గణిత శాస్త్ర విభాగం సమావేశ మందిరంలో బుధవారం ఇటీవల మరణించిన ఆచార్య జె.హనుమంతాచారి సంతాప సభను నిర్వహించారు. పలువురు సీనియర్ ఆచార్యులు, అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు ఆచార్య హనుమంతచారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గణితశాస్త్ర అధ్యాపకులు ఆచార్యులు భాస్కర్ రెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, సుగుణమ్మ, భారతి, సుధాకరయ్య, శ్రీనాథ్, రామకృష్ణప్రసాద్, వెంకటరమణ, పరిశోధకులు, అకడమిక్ కన్సల్టెంట్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



## పర్యావరణానికి విఘాతం..!

(మొదటిపేజీ తరువాయి)

హితులు మండిపడుతున్నారు. సోమవారం రాజుపాలెం చెరువులో వేల రూపాయలు విలువచేసే ఇరువైపులా చెట్లను నరికవేశారు. కొన్నిచెట్లను కొమ్మల వరకు మాత్రమే నరకగా, ఎక్కువగా చెట్టు సగభాగాన్నీ, మొదలు వరకూ మిషనుతో కోసివేశారు. వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేసే క్రమంలో ఈ తరహా చర్యలు తప్పనిసరి అయినప్పటికీ అవసరం లేకుండా, మళ్లీ ట్రిమ్మింగ్ చేసే పనిలేకుండా ఒకేసారి చెట్లను నరికివేయటాన్ని తప్పుపడుతున్నారు. స్వచ్ఛకార్యకర్తలు ఎంతో కష్టపడి మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తూ పెంచి పెద్దవిచేస్తే బాధ్యతారాహిత్యంగా ఇలా నరికివేయటం తీవ్ర ఆవేదనను కలిగించిందని పర్యావరణ హితులు, స్వచ్ఛ ప్రజలు కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేశారు.ఇలా మండలంలో



చాలా చోట్ల ఇదే పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఇటువంటి నిర్లక్ష్యానికి అడ్డుకట్ట వేయాలని మండల వాసులు కోరుతున్నారు.

## సీసీ రోడ్ల నిర్మాణంలో నాణ్యతను పరీక్షించండి

(మొదటిపేజీ తరువాయి)

సంబంధించి పెండింగ్ బిల్లులను సత్వరం ఆన్లైన్‌లో అప్ లోడ్ చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. సిసి రోడ్డు నిర్మాణం జరిగే సమయంలో పంచాయతీరాజ్ ఇంజినీర్లు నాణ్యతను పరీక్షిస్తుండాలని, నాణ్యతాపరంగా ఖచ్చితంగా ఉండాలన్నారు. ఎంజిఎన్‌ఆర్‌ఈజిఎస్ కింద చేపట్టే ఇతర పనులను విస్తృత ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రతిపాదనలు పంపాలన్నారు. ఐసిడిఎస్ అధికారులతో సమన్వయం చేసుకుని అసంపూర్తిగా ఉన్న అంగన్వాడీ భవనాల నిర్మాణాలను పూర్తి చేయడానికి చర్యలు చేపట్టాలన్నారు. సిసి రోడ్ల నిర్మాణంలో వెనుకబడిన మండలాలు పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు.

**సీసీ రోడ్లనిర్మాణాలు...** చిత్తూరు నియోజకవర్గంలో రూ.21 లక్షలతో 6 పనులు పూర్తి కాగా, జిడినెల్లూరు నియోజకవర్గంలో రూ.2.50 కోట్లతో 54పనులు, పలమనేరు నియోజకవర్గంలో రూ.2.88 కోట్లతో 62 పనులు,పూతలపట్టు నియోజకవర్గంలో ఒక కోటి రూపాయలతో 27 పనులు,కుప్పం నియోజకవర్గంలో రూ.4.20కోట్లతో 62పనులు, నగరినియోజకవర్గంలో కోటి రూపాయలతో 9పనులు, పుంగనూరు నియోజకవర్గంలో రూ.91.50లక్షలతో 28 పనులు, మొత్తం రూ.12.89 కోట్లతో 248 పనులు పూర్తి చేయడమైనదన్నారు.

## నూతన బస్సులు ప్రారంభం

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** భక్తుల సౌకర్యార్థం తిరుపతి కాణిపాకం మధ్య రెండు నూతన బస్సులను,అలాగే తిరుపతి నుంచి సత్యవేడుకు అదనంగా మరో బస్సును నడపడానికి ఏపీఎస్‌ఆర్టీసీ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు బుధవారం స్థానిక శాసనసభ్యుడు ఆరణి శ్రీనివాసులు సెంట్రల్ బస్ స్టేషన్ నందు ఈ మూడు బస్సులకు పూజా కార్యక్రమాల అనంతరం పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుతం తిరుపతి నుంచి పుణ్యక్షేత్రమైన కాణిపాకానికి 13 సర్వీసులు నడుస్తున్నాయి. భక్తుల రద్దీ దృష్ట్యా మరో రెండు ఎక్స్ప్రెస్ సర్వీసులను బుధవారం నుంచి ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ బస్సులు తిరుపతి సెంట్రల్ బస్‌స్టేషన్ నుంచి ఉదయం 8 గంటలకు ఒక సర్వీస్ 8:15 గంటలకు మరో సర్వీస్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా మధ్యాహ్నం 12.30గంటలకు ఒకటి, 12.45కు మరో సర్వీసు సాయంత్రం 4-45 గంటలకు ఒకటి 5 గంటలకు మరో సర్వీసు అందుబాటులో ఉంటుందన్నారు.అదేవిధంగా తిరుపతి నుంచి సత్యవేడుకు ఇప్పటి వరకు ఒక బస్సు మాత్రమే ఉండేదని, నేటి నుండి మరో కొత్త సర్వీస్‌ను ఆర్టీసీ వారు ఏర్పాటు చేశారని ఆయన వివరించారు.కొత్తగా ప్రవేశపెట్టిన ఈ బస్సు తిరుపతి నుంచి మధ్యాహ్నం 1గంటకు సత్యవేడుకు బయలుదేరుతుందన్నారు. అనంతరం ఆర్టిసి తిరుపతి డిపో మేనేజర్ బాలాజీ మాట్లాడుతూ ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని పవిత్ర పుణ్యక్షేత్రాలలో తిరుమల తరువాత అంతటి ప్రాచుర్యం కలిగిన కాణిపాకంకు నిత్యం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుంది.ఈ నేపథ్యంలో భక్తులు కొన్ని సందర్భాల్లో బస్సుల్లో నిలబడి ప్రయాణం చేయాల్సి వస్తోందని అన్నారు. కావున భక్తుల అవసరాల మేరకు తిరుపతి నుంచి మరో రెండు సర్వీసులను అదనంగా తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఇదేవిధంగా సత్యవేడుకు భక్తుల రద్దీ దృష్ట్యా మరో సర్వీసును ప్రారంభించామని డిపో మేనేజర్ బాలాజీ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏపీఎస్‌ఆర్టీసీ జిల్లా ప్రజా రవాణా అధికారి ఎం.జగదీష్,తిరుపతి సూపర్వైజర్లు ఉద్యోగ సంఘాల నాయకులు అలాగే ఆర్టీసీ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## విద్యార్థుల మనోకాశానికి సంస్కృతి కార్యక్రమాలు పునాది : వీసీ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** విద్యార్థులు సంస్కృతిక కార్యక్రమాల ద్వారా మనోవికాసానికి పునాది లాంటిదని జాతీయ సంస్కృత విశ్వ విద్యాలయం ఉపకులపతి ఆచార్య జి.ఎస్.ఆర్ కృష్ణ మూర్తి అన్నారు. జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో బుధవారం ఇండోర్ స్టేడియంలోజ్యోతిష విభాగం ద్వారా ప్రారంభించిన వారాహి జ్యోతిర్విజ్ఞాన శోధపత్రికను, శ్రీవేమ భూపాల కళాపరిషత్తును, ఏకలవ్య క్రీడమంచ్ ఉప కులపతి ప్రొ.జి.ఎస్.ఆర్ కృష్ణమూర్తి, ముఖ్య అతిథులు కె.కాశీ విశ్వేశ్వరశర్మ, మేనేజింగ్ ట్రస్టీ శ్రీదేవి వేద విద్యాలయం శ్రీశైలం, డా.కొమరవోలు శివప్రసాద్ ప్రముఖ ఫ్లూట్ విద్వాంసులు గిన్నిస్ రికార్డు సాధించిన సంగీతజ్ఞులు, అజయ్ యూనివర్సిటీ లీగల్ అడ్వైజర్‌లు కార్యక్రమాన్ని ప్రారంభించారు. బ్రహ్మశ్రీ కె.కాశీ విశ్వేశ్వర శర్మ మాట్లాడుతూ జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం ద్వారా శాస్త్రజ్ఞానంతో పాటు సాంస్కృతిక, క్రీడా కార్యక్రమాలను విద్యార్థులకు నిర్వహించడం అభినందనీయమన్నారు. జ్యోతిష శాస్త్రానికి ఉన్నటువంటి మహాత్మ్యాన్ని తెలిసే విధంగా ఇక్కడ జ్యోతిర్విజ్ఞాన శోధపత్రికను ఆవిష్కరించడం అత్యంత ఆనందించదగ్గ విషయమన్నారు. విసి ప్రొ.కృష్ణమూర్తి మాట్లాడుతూ విశ్వవిద్యాలయాన్ని శాస్త్ర-సంగీత-క్రీడా విషయాలలో అగ్రగామిగా నిలుపుతూ ముందుకు వెళ్లడమే ముఖ్య లక్షంగా పెట్టుకుని పని చేస్తున్నామని వివరించారు. ప్రతి ఒక్కరూ కూడా విశ్వవిద్యాలయంలో ఉన్నటువంటి అవకాశాలను ఉపయోగించుకుని అన్ని రంగాల్లో నిష్ణాతులు కావాలని ఆయన విద్యార్థులు ఉద్దేశించి ప్రసంగించారు. డా.కొమరవోలు శివప్రసాద్ కి సీటికా కోవిదులు అని, చిన్నారి గుంటూరు శ్రీహవనికి సంగీత బాలసరస్వతి అని, డా.బి.కె శశికళకు నాట్య విధ్వన్మని అనే బిరుదును అందజేశారు. విశ్వవిద్యాలయంలో క్రీడలకు సంబంధించి ఏకలవ్య క్రీడ మంచ్, సాంస్కృతిక అంశాలకు సంబంధించి శ్రీ వేమ భూపాల సాంస్కృతిక కళాపరిషత్, జ్యోతిర్ విజ్ఞాన సూది పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ సాహిత్య విభాగ ఆచార్యురాలు డాక్టర్ కే.లీనా చంద్ర, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## అయ్యప్పస్వామి భక్తులకు భిక్ష



**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** కార్తీక మాసాన్ని పురస్కరించుకుని తమ్మినపట్నం గ్రామం లోను వెలిసిన కోదండరామస్వామి ఆలయంలో అయ్యప్ప మాల ధారణ వేసిన భక్తులకి నెల రోజులపాటు భిక్ష కార్యక్రమం మొదలు పెట్టడం జరిగినది. కోదండ రామస్వామి దేవస్థానం తమ్మినాపట్నం గ్రామంలో అయ్యప్ప భక్తులకి నిత్యాన్నదానం మొదలుపెట్టడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆలయం కమిటీ ఎక్సగుటివీ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, ధర్మకర్త మండలి కోట సతీష్ యాదవ్, రామయ్య, సుబ్బయ్య, వెంకయ్య, సుధీర్, నాగరాజు, సర్పంచ్ సుబ్రహ్మణ్యం పాల్గొనడం జరిగినది.

## గ్రామ సచివాలయాలను పరిశీలించిన ఎంపీడీఓ

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** చిట్టమూరు ఎంపీడీవో మనోహర్ గౌడ్ మండలంలోని మెట్టు,



ఈశ్వరవాక గ్రామ సచివాలయాలను బుధవారం ఆకస్మికంగా పరిశీలించారు. అధికారుల హాజరు,ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరుపై వివరాలు అడిగి తెలుసుకుని,రిజిస్టర్లను తనిఖీ చేశారు. సచివాలయ అధికారులు సమయపాలన పాటించాలని, ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా అధికారులు పనితీరుండాలని ఆదేశించారు.

## ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు పోషకాహారం పంపిణీ

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** గూడూరు ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో బుధవారం



స్థానిక ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌లో డాక్టర్ రెడ్డి ఆరోగ్య సంజీవని అనే కార్యక్రమం ద్వారా పేద ప్రజలు జనార్దన్ రెడ్డి, రోహిణి సహాయ సహకారాలతో ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల జీవన ప్రమాణాలు పెంచడం కోసం 30మందికి ప్రతినెల పౌష్టికాహారం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ ఇలాంటి మంచి కార్యక్రమాలు చేస్తున్న డాక్టర్ జనార్దన్ రెడ్డి డాక్టర్ రోహిణి సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని భగవంతుని కోరుకుంటూ డాక్టర్ మధు. అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్. ట్రెజరర్ కాటూరు శ్రీనివాసులు, రాము, కుమార్ నాయుడు. మురళి నాయుడు, శ్యామ్, కోట వెంకటేశ్వర్లు, సర్వే శెట్టి నాగరాజు. మల్లీ . కృష్ణారెడ్డి శ్రవణ్. నాగేంద్ర సాయి పాల్గొన్నారు.

## సుదర్శనమ్మ చిత్రపటానికి ఘన నివాళులు

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని జీలపాటూరు గ్రామనికి చెందిన వైయస్సార్‌సీపీ రాష్ట్ర



వైద్య విభాగ ప్రధాన కార్యదర్శి పాలూరు మహేంద్ర రెడ్డి తల్లి పాలూరు సుదర్శనమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం పాలూరు సుదర్శనమ్మ ఉత్తర క్రియల్లో సూళ్లూరు పేట నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు కిలివేటి సంజీవయ్య, ఉమ్మడి నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు మాజీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి జీలపాటూరు గ్రామానికి చేరుకొని సుదర్శనమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు పోలంరెడ్డి శేఖర్ రెడ్డి,నాయకులు మాధవ్ రెడ్డి,పివి రమణా రెడ్డి, చిల్లకూరు గ్రామ పంచాయతీ సర్పంచ్ పగడాల హరి బాబు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 8న మండల మీట్

**గుడిపాల,మేజర్ న్యూస్:** ఈనెల 8వ తేదీన సాధారణ సర్వసభ్య సమావేశం జరుగుతుందని గుడిపాల ఎంపీడీవో శివరాజ్ తెలిపారు. ఈ సమావేశానికి చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ హాజరవుతారన్నారు. సంబంధిత శాఖాధికారులు అందరూ తప్పనిసరిగా హాజరు కావాలని అలాగే ఆ శాఖ యొక్క సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు సంబంధించి వివరాలను ఎంపీడీవో కార్యాలయంలో సమర్పించాలన్నారు. ఈ సమావేశానికి సర్పంచులు, ఎంపీటీసీలు ,కోఆప్షన్ మెంబర్లు పాల్గొనాల్సిందిగా ఆయన తెలిపారు.

## గ్రామాలలో నాటు సారా లేకుండా చూడండి

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** గ్రామీణ ప్రాంతాల్లో నాటు సారా లేకుండా చూడాలని అసిస్టెంట్ సూపరెడ్డెంట్ విజయ్ కుమార్ అన్నారు, కార్వేటి నగరంలో ఉన్న ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయాన్ని ఆయన తనిఖీ నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల్లో నాటు సారా తయారీ చేస్తే వికరించిన వారిపై దాడు నిర్వహించి కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు. మాజీ సైనికులు వారికి ప్రభుత్వం అందిస్తే మద్యాన్ని ఎవరికైనా విక్రయిస్తూ పట్టుపడితే వారి కార్డును రద్దుచేసి కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు. బెల్ట్ షాప్ నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కార్వేటినగరం మేజర్ పంచాయతీ శివాలయం వీధిలో ఉన్న మద్యం దుకాణం ఆలయం గుడి నిబంధనలకు విరుద్ధంగా ఉందని వెంటనే తొలగించాలని గతంలో ధర్నా నిర్వహించిన అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. మద్యం దుకాణాన్ని పరిశీలించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చేతుల మీదుగా నోట్ పుస్తకాలు పంపిణీ

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేట పట్టణ ప్రాంతంలోని బాలికల ఉన్నత పాఠశాల లోని బాలికలకు బుదవారం సూళ్లూరుపేట నియోజక వర్గం ఎమ్మెల్యే డా నెలవల విజయశ్రీ చేతుల మీదుగా ఉచితంగా నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు ఎమ్మెల్యే మాట్లాడుతూ మీ మీద 'మీ తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెట్టుకుని మిమ్ములను ఉన్నత స్థాయిలో చూడాలన్న ఆశతో మిమ్మలను చదివించు చున్నారని వారి కోరికలను తప్పక నెరవేర్చి వారి ఆర్థిక స్తితి గతులు ను మార్చాలని అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులు అన్నారు. ప్రతి ఒక్కరు మీ పేద కుటుంబాలు పడే కష్టాలు తెలుసు కుని మీరు డాక్టర్లుగా 'శాస్త్రవేత్తలుగా ఇంజనీర్లుగా కలెక్టర్లుగా 'పోలీస్ అధికారులు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం



పార్టీ నాయకులు సుదాకర్ రెడ్డి 'రమేష్ కిషోర్ మాదవ నాయుడు' శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## కిషోర్ వికాస్ పథకంను పటిష్టంగా అమలు చేయాలి

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** జిల్లాలో మహిళ అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారులు కిషోర్ వికాస్ పథకం అమలు, పోషకాహార లోపం నివారణకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ సంబంధిత అధికారులకు సూచించారు. బుధవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు మహిళాభివృద్ధి, శిశుసంక్షేమ శాఖపై సిడిపీఓలు, సూపర్వైజర్లుతో సమీక్ష నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారులు కిషోర్ వికాస్ పథకం అమలు పోషకాహార లోపం సాధన దిశగా కృషి చేయాలని తెలిపారు. మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ అధికారులు అంగన్వాడి పనితీరు, అందే సేవలతో పాటు బాలికల సంరక్షణ పై ప్రత్యేక శ్రద్ధ చూపాడంతో పాటు బాలికల మీద జరుగుతున్న అత్యాచారాలు, వాటిని నుండి బాలికలు ఎదుర్కొని మార్గాల గురించి అవగాహన కల్పించాలన్నారు. బాల్యవివాహాల నివారణ దిశగా ప్రత్యేక చర్యలు చేపట్టాలని, బాల్య వివాహాల జరగడం వలన ఆడ పిల్లలు భవిష్యత్తులో ఎదుర్కొనే సమస్యల గురించి వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. అంగన్వాడీ వర్కర్లు, సూపర్వైజర్లు సమాచారము ను సంబంధిత అధికారులకి చేరవేయాలని, సంబంధిత శాఖలు పిల్లల పట్ల త్వరితగతిన స్పందించి వారి రక్షణ సంరక్షణ బాధ్యతలు తీసుకోవాలని సూచించారు. పిల్లలు, బాలింతలు, గర్భవతులకు పోషకాహార లోపం నివారణ దిశగా గుడ్లు సక్రమంగా అందేలా నాణ్యతగా ఉండేలా పర్యవేక్షించి చర్యలు తీసుకోవాలని సిడిపిఓలు సూపర్వైజర్లకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ అధికారిని జయలక్ష్మి, డిసిపిఓ శివ శంకర్, సిడిపిఓలు, సూపర్వైజర్లు తదితర అధికారులు పాల్గొన్నారు.



## అండర్ 14 హాకీ పోటీలకు విందూరు విద్యార్థులు

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:**మండలంలోని విందూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8, 9వ తరగతులు చదువుతున్న విద్యార్థులు గత నెల నెల్లూరులో నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్, అండర్ -14,బాల బాలికల జిల్లా హాకీ జట్టు ఎంపికలలో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనారు. బాలికల జట్టుకు జగదీశ్వరి, యస్వంతి, షేక్. సుమయ, యామిని, వెంకట జనని, బాలుర విభాగంలో గురుసంతోష్ జిల్లా జట్టుకు ఎంపికైనారు. ఎంపికైన విద్యార్థులు ఈనెల 8 నుండి 10వ తేదీ వరకు నక్కపల్లి, అనకాపల్లి జిల్లాలో నిర్వహించు రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారు. ఎంపికైన విద్యార్థులను, విద్యార్థులకు శిక్షణ నిచ్చిన పాఠశాల కరీముల్లాఖాన్‌ను ప్రధానోపాధ్యాయుడు మల్లికార్జునరావు అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీలలో చక్కగా రాణించి జాతీయ జట్టుకు ప్రాతినిధ్యం వహించాలని ఆకాంక్షించారు. పాఠశాల సిబ్బంది జోసఫ్,బాలాజీ, బాలమురళి, పుల్లంరాజు, అనీల్, దయాకర్ అభినందనలు తెలిపారు.

## క్యాన్సర్‌ను ప్రాథమిక దశలోనే నిర్మూలించాలి

**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** క్యాన్సర్ వ్యాధిని ప్రాథమిక దశలో నివారించడం సులభతరమని సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నిరంజన్ బాబు అన్నారు. బుధవారం సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాల ప్రాంగణంలో జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాల ఫార్మసీ ప్రాక్టీస్ లో భాగంగా, శ్రీ వెంకటేశ్వర ఇన్ స్టిట్యూట్ ఆఫ్ క్యాన్సర్ కేర్, అడ్వాన్స్ డ్ రీసెర్చ్, సికెఎస్ డెంటల్ కళాశాల సంయుక్తంగా క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్టులు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రాణాంతక క్యాన్సర్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సకాలంలో వైద్య పరీక్షలు నిర్వహించుకుని వ్యాధులను దూరం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో క్యాన్సర్ ప్రోగ్రామ్ జిల్లా మేనేజర్ హేమంత్ కుమార్, సి కె ఎస్ తేజ డెంటల్ కళాశాల, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ శిరీష రావు, డాక్టర్ జ్యోతి బసిని, డాక్టర్ సునీల్ కుమార్, డాక్టర్ యోగేంద్ర శ్రేష్ఠ, డాక్టర్ నిర్మల, డాక్టర్ తినయ్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




## ఘనంగా వేలూరు జన్మదిన వేడుకలు

### జన్మదిన సందర్భంగా రక్తదానం
### వేలూరుకి పలువురు చరవాణిలో శుభాకాంక్షలు



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని శిరసనంబేడు గ్రామానికి చెందిన కె.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత,తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వేలూరు మురళి కృష్ణా రెడ్డి తనయుడు,మండల తెలుగుదేశం పార్టీ యువ నాయకులు వేలూరు కళ్యాణ్ రెడ్డి 35 వ జన్మదిన వేడుకలు అదే గ్రామానికి చెందిన యువత పెద్ద ఎత్తున పాల్గొని ఘనంగా నిర్వహించారు.వేలూరు కళ్యాణ్ రెడ్డి ని యువత శాలువాతో సత్కరించి భారీ ఎత్తున అతని చేత కేక్ కట్ చెపించి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసారు.జన్మదిన సందర్బంగా కె.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్త దాన శిబిరం ఏర్పాటు చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శిరసనంబేడు నందు పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు స్వీట్స్ పంపిణి చేశారు.అదేవిదంగా వేలూరు కళ్యాణ్ రెడ్డి కళ్యాణ్ రెడ్డి చరవాణిలో జిల్లా స్థాయిలో ఉన్న పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వేలూరు హరి బాబు రెడ్డి,యువత కుంపటి సునీల్,కుంపటి సిసింద్రి,మహేష్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.



### ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు ఉచిత మెగా డీఎస్సీ శిక్షణను

# పొందుటకు దరఖాస్తు స్వీకరణ

**- చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్ :** ఉచిత మెగా డీఎస్సీ శిక్షణను పొందుటకు దరఖాస్తు చేసుకున్న ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు ఈ నెల 10వ తేదిన ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 01.30 గంటల వరకు జరుగు స్క్రీనింగ్ టెస్ట్ కు హాజరు కావలెనని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, సాంఘిక సంక్షేమ శాఖ, అమరావతి వారి ఉత్తర్వుల మేరకు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు మెగా డీఎస్సీ ద్వారా ఎస్.జి.టి స్కూల్ అసిస్టెంట్ పోస్టుల నిమిత్తం ఉచిత బోధన, భోజన మరియు వసతి సౌకర్యములతో మూడు నెలల పాటు శిక్షణ ఇచ్చుటకు నిర్ణయించడం జరిగిందని, ఉచిత మెగా డీఎస్సీ శిక్షణను పొందుటకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు స్క్రీనింగ్ టెస్ట్ కు హాజరు కాగలరని తెలిపారు. స్క్రీనింగ్ పరీక్ష చిత్తూరు జిల్లా కేంద్రం లోని మురకంబట్టు వద్దగల సీతమ్స్ ఇంజనీరింగ్ కళాశాల,ఎస్.వి. సెట్ ఇంజనీరింగ్ కళాశాల, పూతలపట్టు మండలం పి కొత్తకోట వద్ద గల వేము ఇంజనీరింగ్ కళాశాల,గంగవరం మండలం మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాల లో జరగనున్నదని తెలిపారు. డీఎస్సీ శిక్షణను పొందుటకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు స్క్రీనింగ్ టెస్ట్ హాజరు అవుటకు వెబ్ సైట్ నందు హాల్ టికెట్లు వెబ్సైట్ నుండి పొందగలరు.దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఉదయం 10.00 గంటలలోపు సంబంధిత సెంటర్లకు హాజరు కావలెను, పరిక్ష కేంద్రము లోపలకు ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించబడవు. అభ్యర్థులు వెబ్సైట్ నుండి పొందిన హాల్ టికెటు ప్రభుత్వం ద్వారా జారి చేయబడిన ఏదైనా గుర్తింపు పొందిన కార్డుతో పాటు పరిక్ష కేంద్రమునకు అనుమతించబడునని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

### ఎంపీ లాడ్స్, నరేగా, డిఎంఎఫ్ కింద మంజూరైన పనులను

# త్వరితగతిన పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్**



**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరు కాబడిన పనులు, జిల్లా మినరల్ ఫండ్స్ ఎం పి ల్యాండ్ కింద మంజూరైన పనులను త్వరితగతిన పూర్తి చేసి పురోగతిలోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లాలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పలు అభివృద్ధి పనులు, జిల్లా మిన రల్ ఫండ్స్, ఎంపీ లాండ్స్ పనుల పురోగతిపై పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ, గను లు, భూగర్భ శాఖ, సిపిఓ సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షిస్తూ.. జిల్లా లో జిల్లా మినరల్ ఫండ్స్, ఎంపీ లాండ్స్ పనుల పురోగతిపై సమీక్షిస్తూ ప్రారంభ దశ లో ఉన్న పనులు మరియు, మిగిలిన పనులలో పురోగతి సాధించి, త్వరితగతిన పూర్తి చేసేల చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ తెలుగంగ, జి ఎన్ ఎన్ ఎస్ మదన్ గోపాల్, ఎస్ ఈ పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారి రామ్మోహన్, డ్వామా పిడి శ్రీనివాస ప్రసాద్ తదితరలు పాల్గొన్నారు.

### శ్రీవారి సేవలో
### చిత్తూరు పార్లమెంట్ సభ్యులు దగ్గుమళ్ల ప్రసాద్ రావు



**తిరుమల, మేజర్ న్యూస్:** తిరుమల శ్రీవారిని చిత్తూరు పార్లమెంట్ సభ్యులు దగ్గుమళ్ల ప్రసాద్ రావు దర్శించుకున్నారు. బుధవారం ఉదయం విఐపీ విరామ సమయంలో స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు. ఆలయం వెలుపల చిత్తూరు పార్లమెంట్ సభ్యులు దగ్గుమళ్ల ప్రసాద్ రావు మీడియాతో మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన పాలకమండలి సభ్యులను అభినందలను తెలియజేయడానికి వచ్చానని అన్నారు. స్వామి వారి వైభవాన్ని విశ్వవ్యాప్తం చేసేలా పాలకమండలి సభ్యులు కృషి చేయాలని కోరారు. ఎన్డీయే కూటమి అధికారం చేపట్టిన నాటి నుంచి ఏపీలో అభివృద్ధి పరుగులు పెడుతోందన్నారు.

### కాపు సంక్షేమ సంఘం అధ్యక్షులుగా
### గరికపాటి చంద్రశేఖర్

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం కాపు సంక్షేమ సంఘం అధ్యక్షుడుగా గరికిపాటి చంద్రశేఖర్ నియమతులయ్యారు. కాపునాడు సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా నియమించిన చంద్రశేఖర్ని పలువురు కాపు సంఘం నాయకులు అభినందించి ఘనంగా సత్కరించారు. కాపు కుల సంక్షేమానికి నిర్మాణాత్మక కృషి చేస్తామని నూతన నియోజకవర్గ అధ్యక్షులు చంద్రశేఖర్ అన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ కాపు నాడు సంఘం అధ్యక్షుడిగా శ్రీకాళహస్తి పట్టణం చెందిన గరికపాటి చంద్రశేఖర్ను నియమించారు. కాపునాడు జాతీయ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం ఈ మేరకు నియామక ఉత్తర్వులు జారీ చేశారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం కాపునాడు అధ్యక్షుడిగా నియమించిన చంద్రశేఖర్ను స్థానిక కాపు సంఘం నాయకులు ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ కాపు కులస్తుల్లో ఆర్థికంగా వెనకబడిన వారిని గుర్తించి వారికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని, కళ్యాణ మండపం నిర్మాణానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఢిల్లీ కుమార్. వాసు యాదవ్. గిరి గౌడ్, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.



### ముందొచ్చినోళ్ళకే

# బియ్యం వెనకొచ్చినోళ్ళకి మొండిచేయి





**తిరుపతి జిల్లా కోటలోని ఆ రేషన్ దుకాణంలో ఏకంగా 3500 కిలోల బియ్యం మాయమయ్యింది.. ఫలితంగా ముందొచ్చినోళ్ళకే బియ్యం.. వెనుకొచ్చినోళ్ళకి మొండిచేయిలా పరిస్థితి తయారయ్యింది.. కొన్ని నెలల నుండి పేదలకు బియ్యం అందకున్నా అధికారులు ఏమాత్రం పట్టించుకున్న పాపానపోలేదు..**

**కోట, మేజర్ న్యూస్:**

కోట మండల తహసీల్దార్ కార్యాలయానికి కూతవేటు దూరంలోనే ఈ రేషన్ దుకాణం ఉన్నా పేదలకు ఏమాత్రం న్యాయం జరుగడం లేదు.. పైగా ఏం కాదు లే క్రమేపి కోత విధించుకుంటూ రా.. అదే కవర్ అయిపోద్ది.. అని డీలర్ కు సూచించడంతో.. పై అధికారి శాసించాడు-ఈ డీలర్ పాటించాడు.. లా జరుగుతోంది. తిరుపతి జిల్లా కోట మండలం కోట పంచాయతీ పరిధిలో ఓ కాలనీ అల్లారెడ్డి శ్యామసుందరపురం (రేషన్ నెంబర్-6).. దీని పరిధిలోకి శ్రీలక్ష్మమ్మ గిరిజన కాలనీ, అల్లారెడ్డి శ్యామసుందరపురం, రవినగర్ లోని కొన్ని ప్రాంతాలొస్తాయి.. ఆయా ప్రాంతాలలో దాదాపుగా అందరూ బడుగుబలహీనవర్గాలకు చెందిన ప్రజలే.. కాయ కష్టాన్ని నమ్ముకున్న నిరుపేదలే.. ఈ ప్రాంతంలో సుమారు 100 నుండి 150 కుటుంబాలకు రేషన్ సరకులు అందడం లేదు.. గత డీలర్ చేసిన తప్పులు, అధికారుల పర్యవేక్షణ కరువవ్వడం పేదల పాలిట శాపమయ్యింది. దీంతో ఈ రేషన్ దుకాణంలో సుమారు 3,500 కేజీల బియ్యం మాయమయ్యింది.. ఈ సంగతి అధికారులకు తెలిసినా మౌనం వహించడమే గాక భరోసా ఇవ్వడం గమనార్హం.. సబ్సిడీ బియ్యం, ఇతర సరకులు పేదల హక్కు అయినప్పటికీ.. ఎలాంటి జాలి, దయ, కరుణ లేకుండా పేదల కోటాలో ప్రతి నెలా కోతలు.. వందలాది నిరుపేద కుటుంబాలు పస్తులుంటున్నాయి. 647 కార్డులలో సుమారు 120 నుండి 150 కుటుంబాలకు రేషన్ అందడం లేదంటే ఎంతటి దారుణం.. ఒక నెల రెండు నెలలు కాదు.. నెలల నుండి ఇలానే జరుగుతోంది..సంబందిత అధికారులు, ప్రజాప్రతినిధులు ఇంతవరకు ఎవరూ సరిదిద్దలేదు సరికదా.. స్పందించలేదు.. కాగా.. ఇటీవల డీలర్ మారి కొత్త డీలర్ వచ్చారు.. సమస్యను పరిష్కరించుకుని సరిదిద్దుకుందామని ప్రయత్నాలు చేస్తున్నా అధికారుల నుండి కనీస స్పందన లేదు.. పైగా గోడౌన్ నుండే తక్కువ మోతాదులో బియ్యం వస్తుండడంతో కొత్త డీలర్ కూడా ఏం చేయలేని పరిస్థితి. దీంతో బియ్యం కోసం గొడవలు పడి ఘర్షణ వాతావరణం నెలకొంటుంది.. ముందెల్లినోళ్లకు మాత్రమే బియ్యం అందుతుండడంతో బియ్యం అందని వందలాది పేద కుటుంబాల వారు ప్రతి నెలా కడుపులు మాడ్చుకుంటున్నారు.. గత్యంతరం లేక బజార్ లో మార్కెట్ ధరకి బియ్యం, నిత్యావసరాలు కొంటున్నారు.రెవిన్యూ అధికారులు, డీలర్లు కుమ్మక్కవడంతోనే తాము ఇలా పస్తులుంటున్నామని పేదలు కన్నీరుమున్నీరు అవుతున్నారు. నెలల తరబడి సమస్య ఉన్నప్పటికీ నేటికీ సముచిత పరిష్కారం దక్కకపోవడం దారుణమని కోట మండల ప్రజలు అభిప్రాయపడుతున్నారు. వందలాది పేదలకు ఇలాంటి దుస్థితిని తీసుకొచ్చిన వారిపై ఖచ్చితంగా శాఖాపరమైన చర్యలుండాల్సిందేనని డిమాండ్ చేస్తున్నారు. నాటి రోజుల్లో ఇంట్లో బియ్యం ఉంటే పండుగలా భావించి స్వామి బువ్వ అని కడుపునిండా తినే రోజులను గుర్తుకుతెస్తున్నాయి. శ్యామసుందరపురం ప్రాంత ప్రజల పరిస్థితి. మొత్తానికి బియ్యం అందితే పండుగ.. అందకుంటే అర్ధాకలి.. లేదా.. పస్తే. ఆ నెలంతా జేబుకు చిల్లే ఇలా ఒక్కో కుటుంబంలో ఒక్కోలా.పరిష్కారమెప్పుడో మరి.కోట తహసీల్దార్ జయజయరావు ను వివరణ కోరగా.. గత డీలర్ పై 6 ఏ కేసు నమోదు చేస్తామన్నారు. నెలల తరబడి 120 నుండి 160 మందికి బియ్యం అందని విషయంపై రెవిన్యూ ఉన్నతాధికారి, ఓ వీఆర్ఓలపై పలు ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో నాటి డిప్యూటీ తహసీల్దార్(కోట), ప్రస్తుత పౌరసరఫరాల శాఖ డీటీ మల్లికార్జున్ ను వివరణ కోరగా, అర్హులకు బియ్యం అందని సమస్య గురించి తనకెప్పుడో తెలుసునని ఎలాంటి విచారణకైనా సిద్ధమని పేర్కొన్నారు.

# తిరుమల పవిత్రతను కాపాడుకోవడమే మా ప్రాధాన్యత

**– టీటీడీ నూతన ధర్మకర్తల మండలి అధ్యక్షుడు బి.ఆర్.నాయుడు – భక్తుల సేవకు సమిష్టి కృషి చేయాలి – విజయవంతంగా బ్రహ్మోత్సవాలు నిర్వహించిన అధికారులకు అభినందనలు**



**తిరుమల, మేజర్ న్యూస్:** ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన హిందూ పుణ్యక్షేత్రమైన తిరుమల పవిత్రతను కాపాడుకోవడమే ప్రస్తుత టీటీడీ ధర్మకర్తల మండలి ప్రాధాన్యత అని టీటీడీ నూతన ధర్మకర్తల మండలి చైర్మన్ బి.ఆర్. నాయుడు తెలియజేశారు. ప్రమాణస్వీకారం అనంతరం బుధవారం సాయంత్రం తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో ఆయన తొలిసారిగా మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీవారి భక్తులకు సేవ చేసుకునే అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడుకు ధన్యవాదాలు తెలిపారు. తాను చిన్నప్పటి నుండే ప్రతి సంవత్సరం శ్రీవేంకటేశ్వర స్వామిని కాలినడకన వచ్చి దర్శించుకునేవాడినని, ప్రస్తుతం తిరుమలకు వచ్చే లక్షలాది మంది భక్తులకు సేవ చేసుకునే అరుదైన అవకాశాన్ని శ్రీవారు ప్రసాదించడం పూర్వజన్మ సుకృతమన్నారు. భక్తులకు సేవ చేసేందుకు మీడియాతో సహా ప్రతి ఒక్కరూ తోడ్పాటునందించాలని కోరారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు గత నెలలో బ్రహ్మోత్సవాలను ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా విజయవంతంగా నిర్వహించిన అధికారులకు అభినందనలు తెలిపారు. తిరుమల పవిత్రతను కాపాడేందుకు, భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం కల్పించేందుకు అధికారులు సమిష్టి కృషిని కొనసాగించాలని ఆకాంక్షించారు. అంతకుముందు టీటీడీ సీనియర్ అధికారులందరితో చైర్మన్ పరిచయ సమావేశం నిర్వహించారు. టీటీడీ ఈవో జె.శ్యామలరావు టీటీడీ నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ సమర్పించారు. తిరుమల ఆలయం, స్థానిక దేవాలయాలు, అన్నప్రసాదం, విజిలెన్స్, ఆరోగ్యం,



రవాణా, ఐటి, గోశాల, ఉద్యానవనం, అటవీ శాఖ, విద్యాసంస్థలు ప్రాముఖ్యతను వివరించారు. ఆసుపత్రులు, మెడికల్, పిఆర్ వింగ్, రిసెప్షన్, కళ్యాణకట్ట, హిందూ ధార్మిక ప్రాజెక్టులు, యాత్రికుల దర్శనం, వసతి, ఇతర సౌకర్యాలను చూసుకోవడంతో పాటు తమ నిబద్ధతతో సంస్థ ఖ్యాతిని అన్ని స్థాయిలలో ముందుకు తీసుకెళ్లడంలో ఉద్యోగులు అంకితభావంతో ఉన్నారని ఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో టీటీడీ అడిషనల్ ఈవో వెంకయ్య చౌదరి, జేఈవో వీరబ్రహ్మం, సీవీఎస్వో శ్రీధర్, డిఎల్ఓ వరప్రసాదరావు, సిఈ సత్యనారాయణ, పలువురు బోర్డు సభ్యులు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమమే మా లక్ష్యం : ఎమ్మెల్యే ఆరణి

**– ప్రెస్ క్లబ్ సొంత భవనానికి స్థలం ఏర్పాటు చేస్తాం : ఎమ్మెల్యే పులివర్తి నాని**
**– అట్టహాసంగా ప్రెస్ క్లబ్ కార్యవర్గ ప్రమాణ స్వీకారం**

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్**
ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన తిరునగరిలో జర్నలిస్టులు అహర్నిశలు శ్రమిస్తూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండి మరింత అభివృద్ధి జరగడానికి దోహదపడుతున్నారని, వారి సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని శాసనసభ్యులు ఆరణి శ్రీనివాసులు అన్నారు. బుధవారం నగర పరిధిలోని కచ్చపి ఆడిటోరియంలో ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది.

ఈ కార్యక్రమానికి చంద్రగిరి నియోజకవర్గ శాసనసభ్యులు పులివర్తి నాని, పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్, శాసనమండలి సభ్యులు సిపాయి సుబ్రహ్మణ్యం, చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ వరప్రసాద్ రావు, శ్రీవెంకటేశ్వర వేద విశ్వవిద్యాలయం ఉపకులపతి సదాశివమూర్తి, జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, టిటిడి పాలకమండలి సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన ప్రెస్ క్లబ్ కమిటీ చే ఎన్నికల అధికారి బొమ్మల మురళి ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకార మహోత్సవం చేశారు. అనంతరం

ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ తిరుపతిలో పని చేస్తున్న జర్నలిస్టులకు ఇంటి స్థలాల కేటాయింపు విషయమై ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ తిరుపతి ప్రెస్ క్లబ్ అభివృద్ధికి చేదోడు వాదోడుగా తమ సహకారం అందిస్తామని, ప్రెస్ క్లబ్ కు సొంతభవనం నిర్మించుకోవడానికి తిరుపతికి దగ్గరగా చంద్రగిరి నియోజకవర్గంలో స్థలం ఇప్పించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పూతలపట్టు శాసనసభ్యులు కలికిరి మురళీమోహన్ మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా తిరుపతిలో పనిచేసే జర్నలిస్టులకు సొంత ఇంటి స్థలం లేదని, జర్నలిస్టులందరూ ఐక్యంగా ఉండి ఇంటి స్థలాల మంజూరుకు ఐక్య కార్యచరణతో అర్హుల జాబితాను ఇస్తే తప్పనిసరిగా రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే పరిష్కారం చూపుతామన్నారు. ఎస్పీ సుబ్బారాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో వేగంగా తిరుపతి ప్రెస్ క్లబ్ అభివృద్ధి చెందిందన్నారు. తిరుపతి జిల్లా పరిధిలో నేర నియంత్రణకు జర్నలిస్టులు తగిన సహకారాన్ని అందించాలని విజ్ఞప్తి చేశారు. శ్రీవెంకటేశ్వర వేద విశ్వవిద్యాలయం ఉపకులపతి సదా శివమూర్తి మాట్లాడుతూ సమాజంలో జర్నలిస్టుల పాత్ర చాలా కీలకమైనదని జర్నలిస్టుల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ స్టాండింగ్ కమిటీ సభ్యులు ఎస్ కె.బాబు, జనసేన పార్టీ నగర అధ్యక్షుడు రాజారెడ్డి, మార్కెట్ గురువారెడ్డి, బాబ్జి, పాల్గొన్నారు.





**నూతన కార్యవర్గానికి ఘన సన్మానం.....**

ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన తిరుపతి ప్రెస్ క్లబ్ ఎన్నికల్లో గెలుపొందిన అధ్యక్షులు మురళి, కార్యదర్శి బాలచంద్ర, కోశాధికారి చంద్రబాబుతో సహా కార్యవర్గాన్ని తిరుపతి నగరపాలక సంస్థ 48వ డివిజన్ కార్పొరేటర్ అన్నా అనిత యాదవ్, అఖిల భారతీయ యాదవ మహాసభ జాతీయ ఉపాధ్యక్షులు అన్నా రామచంద్రయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. శంకర్ యాదవ్, ముని పాల్గొన్నారు.

# జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించండి

**– చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్: చిత్తూరు జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి వచ్చే పేషంట్లకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సంబందిత అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరము నందు జిల్లా ప్రధాన ఆసుపత్రి నందు పేషంట్లకు అందించే సేవలపై జిల్లా కలెక్టర్ అద్యక్షతన ఆసుపత్రి సూపరిండెంట్,డి సి హెచ్ ఎస్, అపోలో యాజమాన్య ప్రతినిధులతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రధాన ఆసుపత్రిలో వివిధ విభాగాల ద్వారా పేషంట్లకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలని ఇందుకు సంబందిత అధికారులందరూ సమన్వయంతో ముందుకు వెళ్లాలని తెలిపారు. డాక్టర్ ఎన్ టి ఆర్ వైద్య సేవల ద్వారా అందించే వైద్య సేవలను విస్తృతం చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. ఆసుపత్రి నందు అవసరమైన పరీక్షల నిర్వహణ సామర్థ్యాన్ని పెంపొందించుకొనేందుకు కృషి చేయాలని, తద్వారా పేద ప్రజలకు ఆరోగ్య భరోసాను కల్పించేందుకు అవకాశం ఉంటుందని, ఈ దిశగా పనిచేయాలన్నారు. ఆసుపత్రి నందు పారిశుద్ధ్య నిర్వహణ మెరుగుగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డి సి హెచ్ ఎస్ డాక్టర్ ప్రభావతి, డాక్టర్ ఎన్ టి ఆర్ వైద్యసేవా జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ సుదర్శన్, మెడికల్ సూపరిండెంట్ డాక్టర్ అరుణ్ కుమార్, అపోలో యూనిట్ ఇంచార్జ్ నరేష్, సంబందిత అధికారులు పాల్గొన్నారు.



చిత్తూరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరువైన చికిత్స అందించాలని సంబంధిత అధికారులు ఆదేశిస్తున్న జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

## విద్యార్థులు పరిశ్రమల పర్యటన

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** వెదురుకుప్పం డాక్టర్ వైఎస్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు పరిశ్రమల పర్యటన చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అన్నపూర్ణ శారద తెలిపారు. డిగ్రీ కళాశాల విద్యార్థులు తిరుపతి గాజుల మన్యం లోని ఇండోమైమ్ ఇండస్ట్రీని పర్యటించినట్లు చెప్పారు. పరిశ్రమల పట్ల విద్యార్థులు అవగాహన పెంచుకోవడానికి ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో లావణ్య కుమారి, డాక్టర్ పాండ్యరాజ్, స్వామి శివయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.



## హరి ప్రకాష్ సేవలు మరువలేనివి

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** మండలంలోని కత్తిరపల్లి పంచాయతీలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న హరి ప్రకాష్ బదిలీ పైన డిఎం పురం ఉన్నత పాఠశాలకు వెళ్లడంత కత్తిరి పల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వాసుదేవరెడ్డి విశ్రాంతప్రధానోపాధ్యాయులు హేమారెడ్డి ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ హరి ప్రకాష్ కత్తెరపల్లి ఉన్నత పాఠశాలలో చదువుకొని ఇక్కడే ఉద్యోగ పొందడం ఎంతో క్రమశిక్షణతో పనిచేసి అందరి ఆదరాభిమానాలు పొంది బదిలీపై వెళ్లడం చాలా ఆనందదాయకమని మరింత కష్టపడి పనిచేసి ఉన్నత శిఖరాల అధిరోహించాలని వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమం సిబ్బంది పాల్గొన్నారు.



## హల్చల్ చేసిన కొండచిలువ

**గుడిపాల, మేజర్ న్యూస్:** కొండచిలువ హల్చల్ చేసిన ఘటన గుడిపాల మండలంలోని పిళ్ళారి కుప్పం గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. స్థానికుల వివరాల మేరకు ఉపాధిహామీ పనులు నిమిత్తం పిళ్ళారికుప్పంలో కూలీలు పనులు చేస్తుండగా సుమారు 10 అడుగుల పొడవు గల కొండచిలువ పని ప్రాంతంలోకి వచ్చి హల్చల్ చేసింది. స్థానికులు వెంటనే అటవీ శాఖ అధి కారులకు సమాచారాన్ని అందించారు. స్నేక్ క్యాచర్ ప్రేమ్ సహాయంతో ఘటనా స్థలానికి చేరుకొని గంటపాటు శ్రమించి కొండచిలువను పట్టుకున్నారు. అనంతరం సురక్షితంగా అటవీ ప్రాంతంలో వదిలిపెట్టారు.



## దేవస్థానంలో ఈఓ బాపిరెడ్డి తనిఖీలు

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి దేవస్థానం కార్యనిర్వహణాధికారి బాపిరెడ్డి ఆలయలో బుధవారం రాత్రి ఆకస్మిక తనికీలు నిర్వ హించడం జరిగింది. ఆలయంలో సామాన్య భక్తులు ప్రవేశించు మార్గాలను మరియు 200. ఇతర ఆర్జిత సేవా టిక్కెట్లు కొనుగోలు చేసి భక్తులు దర్శనాలకు వెళ్ళు మార్గాలను కంచుగడప వద్ద ఉన్న ఆర్జిత సేవల టికెట్ల స్కానింగ్ కేంద్రాలను పరి శీలించి సిబ్బంది ప్రతి ఒక్కరూ కూడా మరింత జవాబుదారీ తనంతో తమ తమ విధులను నిర్వహించాలని అక్కడ విధుల నిర్వహిస్తున్న సిబ్బందికి తగు సూచనలు జారీ చేయడం జరిగింది.



## ఘనంగా ముంతాజ్ అలీ జన్మదిన వారోత్సవాలు

**చౌడేపల్లి, మేజర్ న్యూస్:** మండలం లోని పెద్ద కొండామర్రి గ్రామంలోని ఆరోగ్యం ది సాక్రెట్ గ్రోవ్‌లో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త విద్యావేత్త సంఘ సంస్కర్త అయిన ది సత్సంగ్ ఫౌండేషన్ ఫౌండర్ ముంతాజ్ అలీ జన్మదిన వారోత్సవాలు. నవంబర్ 6తేదీ సీఎం జన్మదిన పురస్కరించుకొని నవంబర్ 2 నుండి తొమ్మిదవ తేదీ వరకు పలు సేవా కార్యక్రమాలను ది సాక్రెట్ గ్రోవ్ సంస్థ డైరెక్టర్ తేజిందర్ వాలై ఆధ్వర్యంలో నిర్వహిస్తు న్నారు. ప్రతిరోజు వారం రోజులు పాటు ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం దీంతోపాటు విద్యార్థినిలకు ఆరోగ్యం పరిశుభ్రతపై శిక్షణా తరగతులు ఉచిత యోగా తరగతులు నిర్వహిస్తునామని అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయుర్వేద ఫిజీషియన్ సుజాత రామచంద్రన్, డాక్టర్లు సమస్త ప్రతినిధులు గ్రామ సర్పంచ్ సుజాత నాగభూషణం రెడ్డిలు పాల్గొన్నారు.



## ఏఐ అండ్ ఎంఎల్ టెక్నాలజీతో విప్లవాత్మక మార్పులు

**కోట/వాకాడు, మేజర్ న్యూస్:** కోట మండలం విద్యానగర్‌లోని యన్‌బికెఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో మెకానికల్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో జరుగుతున్న అటల్ ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాంలో భాగంగా రెండవ రోజు మంగళవారం ముఖ్యఅతిథిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ మాజీ ఉపకులపతి, ఆంధ్ర యూనివర్సిటీ మెకానికల్ విభాగ ఆచార్యులు డాక్టర్ కే రాంజీ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ మిషన్ లెర్నింగ్, ఫైనైట్ ఎలిమెంట్ అనాలసిస్‌ల అనుసంధానంతో వైమానిక రంగంలో 3డి ప్రింటింగ్ టెక్నాలజీ ఉపయోగించి తయారు చేసే పలు విడిభాగాల ద్వారా ఇంధన సామర్థ్యాన్ని ఎంతో మెరుగు పర్చుకోగలిగారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ డాక్టర్ విజయ్‌కుమార్‌రెడ్డి విభాగాధిపతి డాక్టర్ సిహెచ్ఆర్ విక్రమ్ కుమార్ డాక్టర్ పి శ్రీహరి రెడ్డి, సీనియర్ అధ్యాపకులు పాల్గొన్నారు.




## లోభావి సెంటర్లో కొత్త బోర్ ఏర్పాటు

**45 తాగునీటి కొత్త కొళాయిల ఏర్పాటుకు భూమిపూజ**
**ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే**
**నీటి కష్టాలు తొలగినందుకు లోభావి సెంటర్ ప్రాంత ప్రజలు హర్షం**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా తెలుగు దేశం పార్టీ అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం లోభావి సెంటర్‌లో కొత్త బోరును ఏర్పాటు చేసి మాట నిలబెట్టుకున్నారు. శ్రీకాళహస్తి పట్టణం లోభవి సెంటర్‌లో గత ఎన్నికల ప్రచారంలో ప్రజల సమస్యలు తెలుసుకుని వారికి తాగునీటి సమస్య ఉందని వారు చెప్పగా ఆయన వెంటనే స్పందించి ఎన్నికలలో గెలిచిన వెంటనే లోబావి సెంటర్ నందు కొత్త బోర్ వేపిస్తానని, అలాగే ప్రతి ఇంటికి ఉచిత తగు నీటి కొళాయినీ ఏర్పాటు చేస్తానని మాట బొజ్జల సుధీర్‌రెడ్డి మాట ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం ఎన్నికలలో గెలిచిన వెంటనే ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి లోభావి సెంటర్‌లో కొత్త బోర్‌ను వేయిపించారు. బుధవారం లోభావి సెంటర్‌లో ఇచ్చిన మాట ప్రకారం 45 కొత్త ఉచిత తాగు నీటి కొళాయిలను ఏర్పాటు చేయుటకు శ్రీకాళహస్తి మున్సిపల్ కమిషనర్ గిరి కుమార్, తెలుగు యువత పట్టణ అధ్యక్షులు అద్దంకి కిట్టు పూజ చేసి పనులను ప్రారంభించారు. ఇచ్చిన మాట ప్రకారం లోబాయి సెంటర్ వాసులు నీటి కష్టాలను తీర్చినందుకు ప్రజల తరపున ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డికి, బొజ్జల రిషితా రెడ్డికి, పట్టణ అధ్యక్షులు జి.విజయకుమార్‌కి పట్టణ తెలుగు యువత అధ్యక్షులు అద్దంకి కిట్టు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గిరి కుమార్, తెలుగు యువత పట్టణ అధ్యక్షులు అద్దంకి కిట్టు, 26వ వార్డు ఇంచార్జ్ అద్దంకి యశ్వంత్, కళ్ళతూరు జయప్రకాష్, కమల్, కర్ణకుమార్ మునిసిపల్ ఇంజనీరింగ్ శాఖ అధికారులు లోబావి సెంటర్ ప్రజలు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేస్తాం

**బుచ్చినాయుడు కండ్రిగ సర్కిల్ ఇన్స్పెక్టర్ సీఐ తిమ్మయ్య**

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** తొట్టంబేడు మండలం ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేస్తామని సిఐ తిమ్మయ్య తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఉదయం 6నుంచి సాయంత్రం 6 గంటల వరకు ప్రభుత్వం నిర్దేశించిన రీచ్‌లు నుంచి ఇసుక తరలింపు చేపట్టవచ్చని కేవలం ట్రాక్టర్ల ద్వారానే తరలించాలని తెలిపారు. జెసిబిలు. టిప్పర్లకు. లారీలకు అనుమతి లేదన్నారు. ట్రాక్టర్ డ్రైవర్లకు లైసెన్స్ కలిగి ఉండాలని సంబంధిత వాహనాలు కండిషన్‌లో ఉండ దంతో పాటు ఎప్పటికప్పుడు వాహనాలు పర్యవేక్షించుకోవాలన్నారు. మద్యం సేవించి అధిక వేగంతో వాహనాలు నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు. రెండు రోజులు క్రితం పెన్నలపాడు నుంచి ట్రాక్టర్లు ఓవర్ స్పీడ్‌గా వస్తుండడంతో ఎదురుగా వస్తున్న ఓ రైతు భయ భ్రాంతులకు గురై పక్కనే ఉన్న పంట పొలాల్లో పడిపోయిన విషయం తెలిసిందే. దీంతో పెన్నలపాడు రోడ్డు మార్గంకు చేరుకున్న సిఐ తిమ్మయ్య ఈ మార్గంలో తీసుకున్న తరలిస్తున్న అక్రమార్కులకు తన స్టైల్లో సమాధానం చెప్పారు. ట్రాక్టర్ల యజమానులు కూడా డ్రైవర్లను మద్యం సేవించకుండా ఉండేలా వాహనాలను నడపాలని సూచించారు. ప్రతి బండికి ట్రాక్టర్ కు ట్రక్కుకు నెంబరు కచ్చితంగా ఉండాలని తెలిపారు మంగళవారం సుమారు 15 ట్రాక్టర్లకు జరిమానా విధించినామని రాత్రి వేళల్లో ఇసుక తరలింపు చేపడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



## ఉల్లాస్‌ను విజయవంతం చేయండి

**గుడిపాల, మేజర్‌న్యూస్:** సెర్ప్ ఆధ్వర్యంలో జరిగే ఉల్లాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వయోజన విద్యాశాఖ సూపర్వైజర్ కందేశ్వరరావు అన్నారు. బుధవారం వెలుగు కార్యాలయంలో సెర్ప్ వారిచే నియమించబడిన గ్రామస్థాయి వాలంటీర్లకు సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు సాయంత్రం రెండు గంటల సమయం పాటు బోధనా కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు.గ్రామాలలోని ఆయాలు, పాఠశాల కుక్‌లు, నైట్ వాచ్మెన్లు, గ్రూప్ సభ్యులను అందరిని ఆర్థికపరంగా, డిజిటల్ పరంగా, అక్షరాస్యత చేయాల్సిందే ఈ ఉల్లాస్ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. మండలంలోని 194 మంది నిరక్షరాశ్యులను వంద శాతం అక్షరాస్యతగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపిఎం సుధారాణి, సిసి లోకనాథరెడ్డి పాల్గొన్నారు.



## మామిడి రైతులకు ఆయిల్ పామ్ శిక్షణ

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని మామిడి రైతులకు ఉద్యానశాఖ అధికారి లోకేష్ ఆధ్వర్యంలో శివాలయం ఆలయం వద్ద గురువారం ఉదయం మామిడి రైతులకు ఆయిల్‌పామ్‌పైన శిక్షణా జరుగుతుందన్నారు. ఈ శిక్షణా నిర్వహించుటకు శాస్త్రవేత్తలు, జిల్లా ఉద్యాన అధికారి, ఉద్యానశాఖ అధికారులు, వ్యవసాయశాఖ సిబ్బంది పాల్గొన్ని శిక్షణా కార్యక్రమమును నిర్వస్తునారు. కావున మండలంలోని మామిడి రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నాను. వివరాలకు సెల్ నెంబర్:7995086962.

## నిందితుడిని కఠినంగా శిక్షించేలా చర్యలు చేపడతాం

**ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎస్.టి కమిషన్ సభ్యులు**
**వడిత్యా శంకర్ నాయక్**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా వడమాల పేట మండలంలో మూడున్నర ఏళ్ల బాలిక పై జరిగిన అఘాయిత్యానికి ప్రభుత్వం సకాలంలో స్పందించి చర్యలు తీసుకున్నదనీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎస్.టి కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ అన్నారు. బుధవారం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎస్.టి కమిషన్ సభ్యులు తిరుపతి జిల్లాలోని వడమాల పేట మండలం ఏ.ఎం పురం గ్రామంలోని ఎస్.టి కాలనీలో పర్యటించి ఆరు రోజుల క్రితం మూడున్నర ఏళ్ల పసి పాపపై జరిగిన సంఘటన గురించి మాట్లాడుతూ.. ఇటీవలే ఏ.ఎం పురం గ్రామంలోని ఎస్.టి కాలనీలో అత్యంత పాశవికంగా హత్యకు గురయిన మూడున్నర ఏళ్ల గిరిజన బాలికను అదే గిరిజన కులానికి చెందిన నాగరాజు అనే వ్యక్తి హత్య చేశాడని, ప్రభుత్వం, జిల్లా కలెక్టర్, పోలీసులు, వెంటనే స్పందించి నిందితుడిని పట్టుకుని, రిమాండ్ కి తరలించారని, ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వం స్పందిస్తూ బాధిత కుటుంబానికి పది లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ప్రకటిస్తూ స్వయంగా హోమ్ మినిస్టర్ ఏఎం పురం గ్రామానికి వచ్చి అందచేయడం జరిగిందని తెలిపారు. నిరుపేద గిరిజన యానాది కుటుంబానికి చెందిన వీరికి న్యాయం జరిగేలా ప్రభుత్వం స్పెషల్ కేస్ కింద పరిగణలోనికి తీసుకొని ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేయనుండడం శుభపరిణామం అని అన్నారు. రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులుగా ఈ రోజున ఒక బాధ్యతగా, గిరిజన కుటుంబాన్ని ఓదార్చాలని, వారిలో మనోధైర్యాన్ని నింపాలని వడమాల పేట మండలంలోని ఎఎం పురం గ్రామానికి రావడం జరిగిందని, జరిగిన సంఘటనపై బాలిక తల్లిదండ్రులను అడిగి తెలుసుకోవడం జరిగిందని తెలిపారు. బాలిక తల్లిదండ్రులు తమ పాపను చంపిన నిందితునికి చట్టం ద్వారా శిక్షించాలని, ఇలాంటివి రాష్ట్రంలో పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారని అన్నారు. మండలంలోని ఎఎం పురం ఎస్టీ కాలనీ లో ఇటీవల హత్య కు గురైన బాలిక తల్లిని బుదవారం ఎస్టీ కమిషన్ సభ్యులు పరా మర్శించారు. నెలకు సరిపడే నిత్యావసర సరుకులను అందజేశారు. ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోంటుందని ధైర్యం చెప్పారు. బతుకు తెరువు కోసం ఉద్యోగ అవకాశం కల్పించాలని, తమ సొంత మండలం కేవిబి పురంలో ఇంటి స్థలంతో పాటు ఇల్లు కట్టించాలని కోరింది. ఆయన స్పందిస్తూ జిల్లా కలెక్టర్‌కు పూర్తి స్థాయిలో నివేదిక పంపి తొందరలోనే న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా నిందితుడిపై తొందరగా శిక్ష పడేలా చర్యలు తీసుకొంటామని చెప్పారు. స్థానికులు గ్రామానికి స్మశానం లేదని విన్నవించారు. గ్రామ పరిసరాల్లో స్థలాన్ని గుర్తించి స్మశానానికి స్థలం కేటాయించాలని తహసీల్దార్ జరీనాకు ఆదేశించారు గ్రామం లో నెలకొన్న మౌలిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు దీనిపై సమగ్ర నివేదికను కమిషన్‌కు అందజేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా బి.సూర్యనారాయణ, డీఎస్పీ రవి కుమార్, సిఐ, భాస్కర్ నాయక్, ఎస్ఐ అమర్నాథ రెడ్డి, ఎంపిడిఓ శేషగిరి రావు గిరిజన సంఘాల నాయకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

### తుడా ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి పట్టణాభివృద్ధి శాఖ (తుడా) పరిధిలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని, జరుగుతున్న పనులు వేగవంతం చేయాలని ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. బుధవారం తుడా పరిధిలోని తిరుచానూరు సమీపంలోని పార్కును, తుమ్మలగుంట, అవిలాల చెరువులను ఇంజినీరింగ్ అధికారులతో కలసి పరిశీలించారు. తిరుపతి పట్టణ అభివృద్ధి శాఖ పరిధిలో ప్రజలకు ఆహ్లాదం కలిగించేలా అభివృద్ధి పనులు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే తుడాకు నిధులు సమకూరెందుకు చేయాల్సిన పనులపై కూడా అధికారులు దృష్టి పెట్టాలని అన్నారు. ఇప్పటికే తుడా పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఉపాధ్యక్షులు వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ కృష్ణారెడ్డి, ఈ ఈ రవీంద్ర, డి.ఈ. భాషా, ఉద్యానవన శాఖ అధికారి మాలతి, తదితరులు ఉన్నారు.

## వాలీబాల్ పోటీలకు పెద్దకనపర్తి విద్యార్థి

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** విజయనగరం జిల్లాలో త్వరలో జరుగనున్న రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు తొట్టంబేడు మండలం పెద్దకనపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదువుతున్న జి.జ్ఞాన చరణ్ ఎంపికయ్యారు. అన్నమయ్య జిల్లా మదనపల్లె లో మంగళవారం జరిగిన అండర్-14 జిల్లా స్థాయి పోటీల్లో జ్ఞాన చరణ్ విశేష ప్రతిభ కనబరచడంతో అతనిని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన జ్ఞాన చరణ్ ను బుధవారం పాఠశాల ఉపాధ్యాయులు సన్మానించడంతో పాటు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి.సుబ్రహ్మణ్యం. వ్యాయామ ఉపాధ్యాయుడు ఎం.చెంగల్రాయులు, ఉపాధ్యాయులు బాలాజీ. ఫౌజియా. గోపాల్. మోతీలాల్. సరిత. జరీనా. విజయశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రచందనం కేసులో కానిస్టేబుల్ గురప్ప అరెస్ట్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఎర్రచందనం టాస్క్ ఫోర్స్ పోలీసులు నమోదు చేసిన ఒక కేసులో, యర్రావారిపాలెం పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ చలమకుంట గురప్ప 2958కు ప్రమేయంతో పాటు కేసులో ఉన్న ముద్దాయిలతో సంబంధాలు కలిగి ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. సదరు కానిస్టేబుల్, 4 ముద్దాయికి మధ్య సంబంధాలు ఉన్నట్లు దర్యాప్తులో కూడా నిర్ధారణ అవడంతో ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు, తిరుపతి జిల్లా, రెడ్ సెండెల్ టాస్క్ ఫోర్స్ ఆదేశాల మేరకు పోలీసులు సదరు కానిస్టేబుల్‌ను అరెస్టు చేశారు. ఇప్పటికే అదే కానిస్టేబుల్ 2నెలల క్రితం అవినీతి కార్యకలాపాలకు పాల్పడినందుకు సస్పెన్షన్‌లో కొనసాగుతున్నాడు.

## వీఆర్వోపై చర్యలు తీసుకోండి... ప్రజల వినతి

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణ పరిధిలోని తూర్పు మొగసాలుకు చెందిన ఎస్సీ మహిళలు



బుధవారం వీఆర్వో వెంకట ముని పై చర్యలు తీసుకోవాలని ఎమ్మార్వో కు వినతి పత్రం ఇచ్చారు వారు మాట్లాడుతూ నక్క బండ గ్రామానికి గతంలో వీఆర్వోగా ఉన్న వెంకట ముని నక్క బండలోగవర్నమెంట్ మాకు జారీ చేసిన ఇంటి పట్టాల ను లోన్ ఇప్పిస్తానని తీసుకుని ఇతరులకు అమ్మేశాడు. దీనిపై సమగ్ర విచారణ జరిపి ఆయనపై శాఖపరమైనచర్యలు తీసుకొని మా ఇంటి పట్టాల మాకు ఇప్పించవలసిందిగా బాధ్యులు ఎమ్మార్వో రాముని కోరారు.

## నైపుణ్య గణనపై పంచాయతీ కార్యదర్శులు శిక్షణ

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు నైపుణ్య



గననపై శిక్షణ కార్యక్రమాన్ని వెలుగు సమావేశ మందిరంలో సచి వాలయ సిబ్బందికి, పంచాయతీ కార్యదర్శులకు గ్రామాలలో నైపు ణ్యం కలిగిన వారిని గుర్తించుటకు గాను (నైపుణ్యగణన)పై శిక్షణా కార్యక్రమము నిర్వహింపబడినది. సదరు శిక్షణా కార్యక్రమంనకు పరి పాలనాధికారి విద్యావతి మాట్లాడుతూ గ్రామాలలో గుర్తించి వాటి వివరాలు సేకరించి వారికి కూడా శిక్షణ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జనవరి 5న హైందవ శంఖారావం విజయవంతం చేయండి

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** జనవరి 5వ తేదీన హైందవ శంఖారావాన్ని చేయాలని శివ అన్నారు. స్థానిక వేణుగోపాలస్వామి గుడి వద్ద హైందవ శంఖారావం జనవరి 5వ తేదీన విజయవాడలో బహిరంగ సభ జరగనున్నది, ఆ కార్యక్రమానికి హిందువులందరినీ జాగృతం చేసి హిందూ దేవాలయాల అని పరిరక్షణ ధ్యేయంగా హైందవ శంఖారావం కార్యక్రమం విజయవంతం చేయాలన్నారు. దీనికి సంబంధించి 17వ తేదీన కమిటీ ఎంపిక చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అధ్యక్షులుగా శివ, రోహిత్, రోశయ్య, రమణ తదితరులు పాల్గొన్నారు.

# గురుకులంలో విద్యార్థులే.. పని మనుషులు

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** బడుగు బలహీన వర్గాల వారి పిల్లల భవిషత్‌ను మెరుగుపరచాలని రాష్ట్ర ప్రభుత్వం గురుకుల పాఠశాల లను ఏర్పాటు చేసి పేద విద్యార్థులకు మెరుగైన విద్యను అందిం చాలన్నదే ప్రభుత్వ లక్ష్యం దీంతో గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పెద విద్యార్థులను తల్లి తండ్రులు గురుకుల పాఠశాలలో చేరుస్తారు. అయితే గురుకులపాఠశాల అధికారులు మాత్రం దళిత విద్యార్థుల పట్ల వివక్ష చూపుతూ విధ్యార్ధుల చేత మున్సి పాలిటి పనులు చేపిస్తున్న సూళ్లూరుపేట గురుకుల పాఠశాల సిబ్బంది. పాఠశాల లో ఉన్న చెత్త చేదారాన్ని బాలికల చేత చిమ్మించి ఆ చెత్తను వారి ద్వారనే ఎత్తేస్తున్న గురకుల సిబ్బంది. విధ్యార్డుల పట్ల ఉపా ధ్యాయులు దురుసుగా ప్రవర్తించకూడదని వారి ఒంటిపై న దెబ్బ పడకూడదని అంతే కాకుండా వారి దగ్గర చిన్న చిన్న పనులు కూడా చేయించకూడదని ఆంక్షలు విధించారు. ప్రభుత్వం ఆదేశా లను తుంగలో తొక్కి బాలికల చేత పనులు చేపిస్తున్న గురుకుల పాఠశాల సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.



## నైపుణ్య గణనపై శిక్షణా కార్యక్రమం

**వాకాడు, మేజర్ న్యూస్:** వాకాడు మండల పరిషత్ కార్యాలయం



ఆవరణంలోని స్త్రీ శక్తి భవనంలో బుధవారం ఎంపీడీవో అన్నపూర్ణ రావు ఆధ్వర్యంలో నైపుణ్యగణనపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మండల పరిధిలోని విద్యార్థిని, విద్యార్థులు వివిధ రంగాలలో నైపుణ్యత గురించి తెలుసు కోవాలని అన్నారు, నైపుణ్యత కలిగిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అనేక పారిశ్రామిక రంగాలలో ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగు తుందన్నారు. స్కిల్ డెవలప్మెంట్ కోఆర్డినేటర్ జస్వంత్ మాట్లాడుతూ మండలంలోని నిరుద్యోగులకు సంబంధించి వారి వారి విద్యార్హత తో పాటు నైపుణ్యత కలిగిన ప్రతి ఒక్కరి గణన పై సర్వే చేయాలని సచివాలయ సిబ్బందికి ఆయన సూచించారు. ఈ సమావేశంలో సచివాలయ సిబ్బంది, టిఓటిలు అరవింద్, అశోక్, షమీయుల తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రిని పరామర్శించిన టీడీపీ నేతలు

**నాయుడుపేట టౌన్, మేజర్‌న్యూస్:** మాజీమంత్రి తెలుగుదేశం పార్టీ ఉపాధ్య క్షులు డాక్టర్ పరసా రత్నంను గొట్టిప్రోలు గ్రామంలోని ఆయన నివాసంలో పలువురు తెలుగుదేశం పార్టీనాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పరా మర్శించారు. మాజీమంత్రి పరసారత్నం ఇటీవల అనారోగ్యంతో చెన్నైలోని అపోలో హాస్పిటల్‌లో చికిత్సలుచేయించుకుని డిశ్చార్జ్ అయి తన స్వగ్రామం అయిన గొట్టిప్రోలులోని వారి నివాసంలో విశ్రాంతి తీసుకొంటున్నారు. సమాచారం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ నాయకులు తిరుమూరు సుధాకర్ రెడ్డి, గొట్టిప్రోలు ఎంపీటీసీ పల్లమాల, రామిరెడ్డి, రవీంద్రారెడ్డి, కోటపోలూరు .సుధాకర్ రెడ్డి, కే.ఈశ్వరాజు, మన్మదరావు, పిఆర్‌డి ఈఈ బి.రమణయ్య, ఏఈ, తెలుగుదేశం పార్టీ నాయకులు పరసారత్నం నివాసానికి చేరుకుని ఆయనను పరామర్శించి, ఆరోగ్య పరిస్థితులు తెలుసు కున్నారు. మాజీ మంత్రి డాక్టర్ పరసారత్నం పూర్తి ఆరోగ్యంగా కోలుకొని పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని వారు ఆకాంక్షించారు.



## వైద్యారోగ్య శాఖ మంత్రిని కలిసిన బీజేపీ నేతలు



**నాయుడుపేట టౌన్, మేజర్‌న్యూస్:**

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వై సత్య కుమార్ ను బుధవారం నాయుడుపేట బిజెపి నేతలు అమరావతి లోని సెక్రటేరియట్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రి వై.సత్యకుమార్‌కు బిజెపి నాయకులు బొల్లకాయల విజయ భాస్కర్, ఆశ చెంచు కృష్ణయ్య, దువ్వూరు మధుసూదన్ రెడ్డి లు శాలువాలు కప్పి పుష్పగుచ్చాలు అందజేసి ఘనంగా సన్మానించారు.

## ఆరోగ్య ఉప కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి

**యాదమరి, మేజర్‌న్యూస్:** మాతా శిశు మరణాలను పూర్తిగా నిర్మూ లించే నిమిత్తం చేపట్టిన వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం దేశ వ్యాప్తంగా ప్రతి బుధవారం, శనివారం రోజుల్లో జరుగుతుంది. ఈ కార్యక్రమం అమలు ఎలా జరుగుతున్నదన్న దాన్ని పరిశీలించే నిమిత్తం చిత్తూరు జిల్లా వ్యాధినిరోధక టీకాలు అధికారి డాక్టర్ హనుమంతరావు బుధవారం యాదమరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని యాదమరి ఉప ఆరోగ్య కేంద్రంలో జరుగుతున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉప ఆరోగ్య కేంద్రంలో టీకాలు వేయించుకునే నిమిత్తం చిన్నారు లతో వచ్చిన బాలింతలను, వివిధ పరీక్షల కోసం వచ్చిన గర్భవతులను వారు వేసుకున్న టీకాలు గురించి అడిగి తెలుసుకుని సంతృప్తిని వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ టీ కాల నిమిత్తం వచ్చే సమయంలో వారి వెంట తప్పనిసరిగా యాంటినేటల్ కార్డు తీసుకు రావాలని అలాగే ఏఏ సూది మందు ఎందుకు ఇప్పించుకుంటున్నారు అన్న విషయాలను కూడా తెలుసుకోవాలని సూచించారు. సిబ్బంది 100 శాతం వ్యాధి నిరోధక టీకాలను చిన్నారులకు అందించాలని జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ హనుమంతరావు సూచించారు.



# టీటీడీ పాలకమండలి ప్రమాణ స్వీకారం

**తిరుమల, మేజర్‌న్యూస్:**

తిరుమల తిరుపతి దేవస్థానాల పాలకమండలి చైర్మన్‌గా బి.ఆర్.నాయుడు బుధవారం ఉదయం శ్రీవారి ఆలయంలో పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. ముందుగా క్షేత్ర సాంప్రదాయం పాటిస్తూ బి.ఆర్.నాయుడు కుటుంబ సభ్యులతో కలిసి భూ వరహాస్వామిని దర్శించుకున్నారు. అనంతరం ఆయన వైకుంఠం క్యూ కాంప్లెక్స్ నుండి ఆలయానికి విచ్చేశారు. ఆలయ మహాద్వారం వద్ద టీటీడీ అధికారులు బి.ఆర్.నాయుడుకు స్వాగతం పలికారు. ఆలయంలో బంగారు వాకిలి వద్ద టీటీడీ ఈఓ జె.శ్యామలరావు బి.ఆర్.నాయుడుతో ప్రమాణం చేయించారు.

అనంతరం ఆయన శ్రీవారిని దర్శించుకోగా రంగ నాయకుల మండపంలో పండితులు వేద ఆశీర్వచనం చేశారు. ఈవో చైర్మన్ ను శాలువతో సన్మానించి స్వామివారి ప్రసాదం, చిత్రపటం, టీటీడీ డైరీలు, క్యాలెండర్‌లు అందించారు. అనంతరం ధర్మకర్తల మండలి సభ్యులుగా దేవాదాయశాఖ సెక్రటరీ సత్య నారాయణ, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, జంగా కృష్ణమూర్తి, మల్లెల రాజశేఖర్ గౌడ్, జాస్తి పూర్ణ సాంబశివరావు, ఎం.ఎస్.రాజు, నర్సిరెడ్డి, బూంగునూరు మహేందర్ రెడ్డి, అనుగోలు రంగ శ్రీ, ఆనంద్ సాయి, జానకి దేవి తమ్మిశెట్టి, ఆర్.ఎన్.దర్శన్, ఎం.శాంతారామ్, ఎస్.నరేష్ కుమార్, డాక్టర్ ఆదిత్ దేశాయ్‌లు ప్రమాణం స్వీకారం చేశారు. వీరిచే టీటీడీ అడిషనల్ ఈఓ సి.హెచ్.వెంకయ్య చౌదరి ప్రమాణ స్వీకారం చేయించారు. వీరికి రంగ నాయకుల మండపంలో పండితులు వేదాశీర్వచనం చేసి ప్రసాదాలు అందించగా అధికారులు శ్రీవారి చిత్ర పటం, డైరీలు, క్యాలెండర్లు అందజేశారు. కాగా మధ్యాహ్నం 2 గంటలకు పి.రామ్మూర్తి ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో టీటీడీ జేఈవో వీరబ్రహ్మం, సీవీఎస్వో శ్రీధర్, డిప్యూటీ ఈవోలు లోకనాథం, ప్రశాంతి, భాస్కర్‌లు పాల్గొన్నారు.


మహేందర్ రెడ్డి


అనుగోలు రంగశ్రీ


తమ్మిశెట్టి జానకి దేవి


వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి


మల్లెల రాజశేఖర్ గౌడ్


శాంతారామ్


జంగా కృష్ణమూర్తి


ఆనంద్ సాయి


ఆదిత్ దేశాయ్


జాస్తి పూర్ణ సాంబశివరావు


దర్శన్


నరేష్ కుమార్


రామ్మూర్తి


ఎంఎస్.రాజు

## బాడ్మింటన్ రాష్ట్రస్థాయి పోటీలలో బృందావన్ విద్యార్థికి వెండి పతకం




**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ప్రొద్దుటూరు జిల్లా నందు జార్జ్ కొరనేషన్ క్లబ్ ఇండోర్ స్టేడియంలో జరిగిన అండర్ 19 కేటగిరిలో చిత్తూరు జిల్లా చిత్తూరు నగరం స్థానిక సంతపేటకు చెందిన బృందావన్ సీనియర్ సెకండరీ స్కూల్ విద్యార్థి ప్రణవ్ సాయి వెండి పతకం సాధించారు. అలాగే జాతీయ స్థాయి టోర్నమెంటుకు ఎంపికయ్యాడరు. బృందావన్ పాఠశాల కరస్పాండెంట్ శైలజ కుమారి మాట్లాడుతు క్రీడాకారుల్ని ప్రోత్సాహించడంలో తమ పాఠశాల ముందుంటుందన్నారు. ఇందులో భాగంగా బృందావన్ పాఠశాల డైరెక్టర్ ప్రియతేజ విద్యార్థులు విజేతను అభినందించారు.

## నిబంధనల మేరకే అనుమతులు మంజూరు చేయండి : కమిషనర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలో నిబంధనల మేరకు అన్ని సక్రమంగా ఉంటేనే భవన నిర్మాణ అనుమతులు ఇవ్వాలని నగర పాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య పట్టణ ప్రణా ళిక విభాగం అధికారులను ఆదేశించారు. నగరంలో అనధి కారిక అపార్ట్మెంట్ల నిర్మాణం, ప్రకటన బోర్డుల రెన్యు వల్, భవన నిర్మాణ ప్లాన్ అనుమతులు, తదితర అంశాలపై పట్టణ ప్రణాళిక విభాగం అధికారులతో బుధవారం కమిషనర్ సమీక్షా సమావేశం నిర్వ హించారు. కమిషనర్ మాట్లాడుతూ నగర పరిధిలో దరఖాస్తు చేసిన భవననిర్మాణాలు, అపార్ట్మెంట్ల నిర్మాణా లకు నిర్దేశిత గడువులోగా తగిన అనుమతులు మంజూరు చేయాలన్నారు. ఎటువంటి అనుమతులు మంజూరు చేయాలన్నా అధికారులు, సిబ్బంది క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి నిబంధనలకు అనుగుణంగా ఉన్న వారికే ఇవ్వాలన్నారు. నగరపాలక సంస్థ అను మతులు అధికారికంగా ఉన్న అపార్ట్మెంట్లలోని ఫ్లాట్స్‌కి భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బందులూ కలగవనే విష యాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళాలని అధికారులకు సూచించారు. నిబంధనలకు ఉల్లంఘించి ఆక్ర మణలకు పాల్పడితే తొలగించడం జరుగు తుందని ప్రజలకు తెలియజేయాలన్నారు. నగరంలో ప్రకటన హోర్డింగ్స్‌కి అనుమతులు పరిశీలించి లేని వాటిని తొలగించాలన్నారు. కోర్టులో వాజ్యం ఉన్న వాటిని పరిశీలించి వీలైనంత త్వరగా సమస్య పరిష్కరించేందుకు కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. అనుమతులు మంజూరులో ఎటువంటి పొరపాట్లు జరిగినా సంబంధిత సిబ్బందిపై కఠిన చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు. ప్రజలు కూడా నగరపాలక సంస్థ తరపున అన్ని అనుమతులు ఉన్న అపార్ట్మెంట్స్, లేఔట్లలో ఫ్లాట్స్ కొనుగోలు చేస్తే, భవిష్యత్తులో ఎటు వంటి ఇబ్బందులూ ఉండవని కమిషనర్ ప్రజలకు తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్‌రెడ్డి, డిసిపి మహాపాత్ర, ఏసిపి బాలాజి, రమణ, సర్వేయర్ కోటేశ్వర రావులు ఉన్నారు.



## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో తిరుపతి జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

చంద్రగిరి నియోజకవర్గం :
1.చంద్రగిరి, 2.పాకాల, 3.చిన్న గొట్టికల్లు, 4.ఎర్రవారి పాలెం

వెంకటగిరి నియోజకవర్గం :
1. బాలాయపల్లి

సత్యవేడు నియోజకవర్గం :
1.సత్యవేడు, 2. బి.ఎన్.కండ్రిగ, 3. నాగలాపురం, 4. పిచ్చాటూరు, 5. నారాయణవనం

కె.సురేష్‌బాబు
( బ్రాంచ్ మేనేజర్)
ఫోన్ నెంబర్: 9346318232

ఎన్.లక్ష్మినారాయణ
(రీజనల్ మేనేజర్)
ఫోన్ నెంబర్: 6301107116